సత్యం మందపాటి చెప్పిన

# ఎన్నారై కబుర్లు
## (ఇంకోటి)



అప్పుడు
మీకు నచ్చిన, మీరు మెచ్చిన
ఎన్నారై కబుర్లు (ఒకటి)
ఎన్నారై కబుర్లు (మరోటి)

ఇప్పుడు
ఎన్నారై కబుర్లు (ఇంకోటి)

# సత్యం మందపాటి చెప్పిన

# ఎన్నారై కబుర్లు

## (ఇంకోటి)


## తెలుగు సాహిత్య సౌరభం

గుంటూరు      హైదరాబాద్      ఆస్టిన్

**Telugu Sahitya Sourabham**

**Guntur, Hyderabad and Austin, TX (USA)**

Publication No. 11

November, 2015

Copy Right: Satyam Mandapati

Typesetting:  Satyam Mandapati

Cover Page: Satyam Mandapati

Writers email address: satyam_mandapati@yahoo.com

E-Book Released Through:  www.kinige.com

Rs. 80/

# ఎన్నారై కబుర్లు
# ఒకటి... మరోటి... ఇప్పుడు ఇంకోటి!

ఎన్నారై కబుర్లు ఆంధ్రభూమి వారపత్రికలో నాలుగు సంవత్సరాల పైగా, ప్రతి వారం 200 పైన వ్యాసాలు వ్రాసాను. చదివిన ప్రతివారూ ఎంతో మెచ్చుకుని ఆదరించి, ప్రోత్సహించిన వ్యాసాలివి. ప్రచురణ పూర్తి అవగానే, ఎన్నారై కబుర్లు (ఒకటి) అనీ, ఎన్నారై కబుర్లు (మరోటి) అనీ మొత్తం నూట నలభై వ్యాసాలని రెండు పుస్తకాలుగా ప్రచురించాం. ప్రచురించి ఒక సంవత్సరం కూడా కాకుండానే అన్ని కాపీలు అయిపోతే, రెండు పుస్తకాలనీ మళ్ళీ మరోసారి ముద్రించాం. అంతేకాదు. ఇండియాలోని అమెరికన్ కాన్సలేట్ ఆఫీసులో వీసాల కోసం వచ్చిన వారి చేతుల్లో ఇవి వున్నాయనీ, వాటిని అమెరికా వచ్చేవారు గైడ్లుగా వాడుతున్నారనీ విని ఎంతో సంతోషం వేసింది. ఈ వ్యాసాలు వ్రాసినందుకు ఫలితం కనిపించింది.

అవి కూడా అయిపోయాక వాటిని ఈ-పుస్తకాలుగా కినిగే వారి సౌజన్యంతో ప్రచురించాం. ప్రచురించిన కొన్ని వారాల్లోనే ఎక్కువగా అమ్ముడుపోయిన పుస్తకాల లిస్టులోకి చేరాయి.

ఎంతోమంది సాహిత్యాభిమానులూ, మిత్రులూ, 'మరి మిగతా వ్యాసాలు ప్రచురించలేదేమండీ' అని నిలదీసి అడిగారు కూడానూ. అందుకే మిగిలిన వ్యాసాల్లో ముఖ్యమైనవి ఎన్నుకుని, ఎన్నారై కబుర్లు (ఇంకోటి) అని ఇప్పుడు ఈ ఈ-పుస్తకాన్ని మళ్ళీ కినిగే వారి సౌజన్యంతోనే మీ చేతుల్లో పెడుతున్నాం. ఇక మీ ఇష్టం. ఇది ప్రింటు పుస్తకంగా వేయటం లేదు.

సత్యం మందపాటి

థిక్ ట్రూత్

# మిత్రవాక్యం

ఆంధ్రదేశంలో ఇప్పుడు చెలామణిలో వున్న ఓ మందపాటి సత్యం గురించి చెప్పమంటారా? అమెరికాను తిట్టడం, అదే నోటితో అమెరికాకు ఆహ్వానానికి ప్రాధేయ పడటం. ఎన్.ఆర్.ఐ.లంటే అమెరికా యాత్రికి ప్రయోజకులు. తమ గ్రంధాలను సాంస్కృతిక కళలను డాలర్లలో ప్రోత్సహించేవారు. గొప్ప పెళ్లి సంబంధాలవారు. పైకి సామ్రాజ్యవాద నిరసన. లోన అమెరికా పట్ల ఆరాధన. ఇది హిపోక్రసీయే! కానీ ఇండియాలో, అందునా ఆంధ్రప్రదేశ్లో చెలామణిలో వున్న వాస్తవం.

ఎన్.ఆర్.ఐ.లంటే ఇప్పుడు ఇండియాలోనే వున్నారు. ఎవరంటారా? 'నాన్ రెస్పెక్టేడ్ ఇండియన్స్'. 'మనవాళ్ళు వట్టి వెధవాయలోయ్' అన్నాడు గిరీశం. తెలుగు భాష పట్ల, సంస్కృతి పట్ల, కళారూపాల పట్ల గొప్ప అభిమానంతో అమెరికాలోని తెలుగువారు ఆంద్రదేశంనించీ సాహితీవేత్తలని, కళాకారులని, సాంస్కృతిక బృందాలని ఆహ్వానిస్తుంటే అక్కడికి వెళ్లి డబ్బు కాపీనంతో, వికార చేష్టలతో గౌరవాన్ని కోల్పోతున్నవారున్నారు. అదే సమయంలో చదువుల కోసం, ఉద్యోగాల కోసం, అనివార్యంగా అమెరికాకి తరలివెడుతున్న భారతీయుల్లో తెలుగువారూ ఎందరో వున్నారు. 'మనిషి మనిషికీ ఒక ఆశ. ఆశ జీవితానికి శ్వాస మరి'. ఈ వ్యవహారమంతా సత్యంకు తెలుసు. అమెరికాలో వున్నా ఆ 'మెరిక' లాంటి సృజనశీలత అతని సొంతం. 'తెలుగువాడు పైకొస్తున్నాడు, తొక్కేయండి' అనే బాపతు గాళ్ళు తనకు బాగా తెలుసు.

మందపాటి సత్యం రచయిత. కథకుడు. అమెరికాలో ఎన్.ఆర్.ఐ.గా, ఉద్యోగం చేసుకుంటూ తెలుగు బడి, తెలుగు నుడి, ఒడి చేర్చుకున్నవాడు. అమెరికా గురించీ, ఇండియా గురించీ ఇరుపార్శ్వాలనూ ఎరిగినవాడు. ఇండియానించీ నెలనెలా కొన్ని వేలలో దిగుమతి అవుతున్న మన భారతీయులకీ, ముఖ్యంగా తెలుగువాళ్ళకి అమెరికా జీవితం సవ్యంగా గడపటానికి వలసిన రకరకాల విషయాలపై సమాచారం ఇవ్వాలన్న సంకల్పమే బహు దొడ్డది. 'ఎన్నారై కబుర్లు' అలా రూపు దాల్చినవే!

ఆంధ్రభూమి వారపత్రిక ఎడిటర్ ఎ.ఎస్.లక్ష్మిగారు దీన్నొక శీర్షికగా మలచి, వారం వారం రాయించి ఈ కబుర్లకు కాలక్షేపాన్నే కాక, గొప్ప ప్రయోజనాన్ని కూడా సంతరించిపెట్టారు.

చుట్టంచూపుగా వచ్చేవాళ్ళకి ఫరవాలేదు. ఎవరో ఇక్కడ సహాయం చేస్తారు. ఇక్కడ చదువుకోటానికి వచ్చేవాళ్ళూ, ఉద్యోగాలకి వచ్చేవాళ్ళేలాటి బాధలూ పడకూడదనే తన పాతికేళ్ళ అమెరికా అనుభవంతో చూసినవీ, నేర్చుకున్నవీ, మిత్రుల అనుభవాలూ చక్కని విశ్లేషణలతో, పరిశోధనతో, హాస్య చమత్కారాలతో, మాననీయ విలువలని మూలకందంగా చేసుకుని, మందపాటి సత్యం ఈ కబుర్లు వెలువరించారు.అమెరికాలో భారతీయుల జీవితాన్నీ, ఇండియాలో మనవాళ్ళ అమెరికా మోజునీ నిశితంగా పరిశీలించిన పాటవం, ఈ రెండో సంపుటిలోని డెభై నాలుగు వ్యాసాలలో స్ఫుటంగా, ఇంత విస్తారమైన ఇతివృత్తాలను ఎన్నుకుని నిర్వహించటంలో గొప్పగా ద్యోతకమవుతుంది!

ముళ్ళపూడి రమణ ఊరికే అనలేదు, సత్యానిది 'ఇంఫోటైన్ మెంటాలిటీ' అని. సమాచారాన్నీ, సరదానీ మేళవించి, అదే సమయంలో బాధ్యతలనూ, కర్తవ్యాలనూ గుర్తు చేస్తూ, సలహాలనూ సంప్రదింపులనూ

అందిస్తూ, ఈ ఎన్నారై కబుర్లను కేవలం 'డయాస్పోరా' సాహిత్యంగానే కాక, అమెరికా రాగోరేవారికీ, వచ్చి వుండగోరేవారికీ ఒక కర దీపికగా, హితవరిగా సంతరించారు.

ఎన్నో విస్తారమైన విషయాల్ని క్రోడీకరించి, ఇంత కమనీయంగా వివరించి చెప్పడం నిజంగా గొప్ప సృజనాత్మక ప్రతిభ. వారం వారం కైవారం!

అమెరికా వెళ్ళినా, వెళ్ళకపోయినా, ఇండియాలోని ప్రతివారూ ఓసారి ఈ ఎన్నారై కబుర్లు చదివితీరాలి. అమెరికా తెలుగువారూ విధిగా ఈ కబుర్లు తమ అనుభవాలతో కలిపి కలబోసుకోవచ్చు. వెరసి ఇది ఉపయుక్తమైన మాటామంతీ! ఒక మంచి పరామర్శ గ్రంథం. కథకుడిగా ప్రసిద్ధుడైన సత్యం మందపాటి ఈ కబుర్ల ద్వారా ఒక ఇష్టుడైన కాలమిష్టుగా, హ్యూమనిష్టుగా, తనదైన హ్యూమరిష్టు పంథాలో పాఠక జన హృదయాలను నిస్సందేహంగా అలరించగలడు. అందుకు దాఖలాయే ఈ 'ఎన్నారై కబుర్లు'. మార్గదర్శక రచయితగా అమెరికాకు, ఆంధ్రదేశంలోనూ ఇక ఈ మందపాటి సత్యం గొప్ప చెలామణిలో వుండటం ఖాయం. ఇది మిత్ర వాక్యం.

సదా మీ

సుధామ

# గట్టి మాటలు!

కాలమ్ రాయటంలోని కష్టాలు నాకు బాగా తెలుసు. అందులోనూ పరిధిని నిర్ణయించడం కుదరని ఎన్నారై కబుర్లలాంటి కాలమ్‌లు అయితే మరీనూ. వాటిని చదువుతుంటే రచయిత ఈ విషయం ఇంతకు ముందెక్కడో చెప్పాడు కదా అనిపించకూడదు. ఎంచుకునే సబ్జెక్టులే కాదు, వాటిని చెప్పే తీరులోనూ ఎంతో వైవిధ్యం, నిత్య నూతనత్వం కనపడాలి. వారం వారం ఠంచనుగా అందించాలి. ఈ ఈతి బాధల గురించి తెలీని పాఠకులెవరేనా తేలిగ్గా 'ఫలానా కాలమ్ బోరుకొడుతోంది ఎడిటర్జీ' అని పత్రిక్కి కార్డు రాసి పడేస్తారేమోనన్న భయం ఒకటి పీడిస్తూ ఉంటుంది.

అయితే అన్నీ అందరికీ నచ్చేలా రాయడం ఏ కాలమిస్టుకైనా అసంభవం అని ఎడిటర్లకీ తెలుసు. కాబట్టి పాఠకుల రెస్పాన్స్ అనే దాన్ని కాచివడబోసేందుకు ఎవరి పద్ధతులు వాళ్ళకి ఉంటాయి. ట్రేడ్ సీక్రెట్స్‌లాంటి వన్నమాట. మెజారిటీ చదువరులను దృష్టిలో ఉంచుకునే పత్రిక రూపుదిద్దుకుంటుందన్నది మాత్రం రహస్యం కాదు, వాస్తవం.

ఇష్టమైన పనిలో కష్టం తోచదని అందరికీ తెలిసిందే. అందుకే సత్యంగారు ఉద్యోగ బాధ్యతల్లో ఎంత బిజీ అయినా, తన రచనా వ్యాసాంగానికి ఎలాగోలా తీరిక చేసుకుంటూనే ఉన్నారు. పైన చెప్పిన కష్టాలన్నీ గట్టెక్కుతూనే ఉన్నారు. అందుకు ముందుగా ఆయన్ని అభినందించి తీరాలి.

ఎన్నారై అంటే ఇండియాలో లేని ఇండియన్ అన్నమాట. కానీ ఈ శీర్షిక కింద ఆయన చెప్పినవి కాలక్షేపం కబుర్లు కావు. ఒట్టి మాటలూ కావు. చాలా కాన్ఫిడెన్స్‌తో చెప్పిన గట్టి మాటలు. వాటిలో వింతలూ విశేషాలూ ఉంటాయి. రచయితగా సత్యంగారి అనుభవాలూ, అనుభూతులూ ఉంటాయి. కొత్త - లోచనలుంటాయి. ఇండియాలో పుట్టి పెరిగి, మరో

దేశంలో ఉంటూ, అప్పుడప్పుడూ మన దేశం వచ్చి చూసి వెళ్తున్న ఒక అనుభవజ్ఞుడి స్వగతంలా ఉంటాయి.

మారుతున్న సాంస్కృతిక, సామాజిక, రాజకీయ పరిస్థితుల అవలోకనంతోపాటు, విదేశాల్లో ఉంటున్న భారతీయుల మనస్తత్వ చిత్రణనీ సత్యంగారు అలవోకగా చేయగలిగారు. పాఠకులకి ఇంకా ఎన్నో విషయాలమీద కుతూహలం రేకెత్తించగలిగారు. అందుకు కారణం ఆయన శైలి. ఆయన చెప్పే ఏ కబురూ మరో కబురులా వుండదు. ఓసారి ఆప్త మిత్రుడిలా మనసులో మాటలు పంచుకుంటున్నట్టు ఉంటే, మరోసారి మాస్టారి అవతారమెత్తి పాఠం చెబుతున్నట్టు ఉంటుంది. ఒకసారి ప్రపంచాన్ని చూసి పరిహాసం చేస్తున్నట్టు తోస్తే, ఇంకోసారి మనని చూసి మనమే నవ్వుకోగలిగేట్లు చేస్తుంది. ఏ రకంగా చూసిన ఈ ఎన్నారై కబుర్లలో రచయిత హాస్యప్రియత్వం, సహృదయం స్పష్టంగా కనిపిస్తుంటాయి. నిష్టూరంగా ఉండే నిజాలనైనా సత్యంగారు నొప్పించకుండా తమాషాగా చెబుతారు. 'ఎన్నారై కబుర్లు' చదివాక ఈ మాట మీరూ అంటారు.

ఎ.ఎస్.లక్ష్మి
న్యూస్ ఎడిటర్
ఆంధ్రభూమి వారపత్రిక
ఆంధ్రభూమి మాసపత్రిక
36, సరోజినిదేవి రోడ్
సికింద్రాబాద్

# సత్యమేవ జయతే!

ఎన్నారై కబుర్లలో వ్రాసినట్టుగా, నేను ఎప్పుడు వివిధ సంస్కృతుల గురించి తెలుసుకునే సెమినార్లకి వెళ్ళినా, నన్నో విషయం బాధిస్తూ వుండేది.

చైనా జపాన్‌లాటి దేశాల్లో మనం ఎలా ప్రవర్తించాలో ఎలా ప్రవర్తించ కూడదో, ఏం చెప్పాలో ఏం చెప్పకూడదో నేర్పే సెమినార్లవి. అవేవో సరదాగా వున్నా నాలాటివారికి ఎంతో ఉపయోగకరంగా వుండేవి. మనకి కావలసినవక్కడ సాధించుకురావటానికి ఎంతో దోహదం చేసేవి. మరి ఇండియానించీ నెలనెలా కొన్నివేలలో దిగుమతవుతున్న భారతీయులకి ముఖ్యంగా తెలుగువారికి అమెరికా జీవితం సవ్యంగా గడపటానికి కావలసిన విషయాలపై సమాచారం ఇచ్చేవారు నాకు కనపడలేదు. చుట్టం చూపుగా వచ్చేవాళ్ళకి ఫరవాలేదు ఎవరో ఇక్కడ సహాయం చేస్తారు. చదువుకోటానికి వచ్చేవాళ్ళూ ఉద్యోగాలకి వచ్చేవాళ్ళు మొదట్లో నానా బాధలూ పడటం చూస్తున్నదే.

ఇండియాలో స్నేహితుల ద్వారా చూసేవి పరిమితమైన అనుభవాలు. అందుకని నా పాతికేళ్ళ అమెరికా అనుభవంలో, నేను చూసినవీ నేర్చుకున్నవీ, మిత్రుల అనుభవాలూ, నాకు చేతనైన పద్ధతిలో వ్రాసి, పాఠకులకి అందివ్వటం నా బాధ్యత అనిపించింది.

అలాటివి నాలుగైదు వ్యాసాల్లో వ్రాసి ఆంధ్రభూమి వారపత్రికకి పంపిం చాను. ఎయస్‌లక్ష్మిగారవి ప్రచురిస్తాను కానీ, నాలుగైదులా కాదు ఒక శీర్షికలా వారపత్రికలో నడుపుదామని ఉత్తరం వ్రాశారు. ఇక్కడ ఆఫీసు పనితోనూ, తత్సం బంధమైన ప్రయాణాలతోనూ, నేను నడుపుతున్న తెలుగు స్కూలు పనితోనూ, కథా వ్యాసాంగంతో అప్పటికే ఎన్నో గంటలు పనిచేస్తున్న నాకది జరిగే పనిలా కనిపించలేదు. అదే వ్రాశాను. కానీ పట్టు విడవని లక్ష్మిగారు, మీరు కనీసం పది వ్యాసాలు వ్రాసేదాకా – గి, అప్పుడు ప్రచురణ మొదలుపెడతాను, దానితో మీకు సమయమూ సరిపోతుంది, వెసులుబాటూ అవుతుంది అని మొహమాట పెట్టారు. అలా మొదలయినాయి ఈ ఎన్నారై కబుర్లు.

ఒక సంవత్సరం పైన, అంటే 66 వ్యాసాలు వ్రాశాక, – ఆపేద్దామనుకుని ఆగనా సాగనా అని ఒక వ్యాసం వ్రాశాను. సంపాదకులూ,

పాఠకులూ సాగమనే ఆశీర్వదించారు. ఈ వ్యాసాలు నాలుగు సంవత్సరాల పైగా, 250 వ్రాశాను. అనుకున్నదానికన్నా ఇన్నాళ్ళు దీన్నిలా నడిపించింది లక్ష్మిగారి ప్రోత్సాహం పట్టుదలా. తర్వాత పాఠకుల స్పందనా వారి ఈమెయిల్సూ. మూడవది నాకు తెలిసిన విషయాలు నలుగురితో పంచుకోవాలనే తపనా.

గవర్నమెంటాలిటీ కథలు అనే నా పుస్తకానికి, గురువుగారు ముళ్ళపూడి వెంకటరమణగారు ముందుమాట వ్రాశారు. నేను నా రచనల్లో, ఇన్ఫర్మేషన్ ఇస్తునే ఎంటర్టెయిన్ చేస్తాననీ, అందుకని నాది 'ఇన్ఫోటైన్‌మెంటాలిటీ' అనీ వ్రాశారు. దానికి జవాబుగా నేను కూడా - నా రచనల్లో ఎక్కడయినా హాస్యం కనిపిస్తే అది రమణగారి ప్రభావం అనీ, కనపడకపోతే అది నా 'రాత' అనీ వ్రాశాను. ఈ ఎన్నారై కబుర్లలో మీకు - ఇన్ఫోటైన్‌మెంట్ కనిపిస్తే అది ఆయన ఆశీర్వాద ఫలితం.

నేను వ్రాసిన వాటిలో, నాకు వచ్చిన పాఠకుల స్పందన ప్రకారం, కొన్ని ఎంతో ఉపయోగకరంగానూ, కొన్ని హాస్యపూరితంగానూ, కొన్ని వ్యంగ్యంగానూ వున్నాయని. కొన్ని బాగాలేవనీ, వాటిల్లో పైన చెప్పినవి ఏమీలేవనీ, చెప్పిన వాళ్ళందరికీ కృతజ్ఞతలు. అవే నన్ను విషయపరంగా ముందుకు నడిపించిన మణిదీపాలు.

ఆంధ్రభూమి వారపత్రిక సంపాదకవర్గంవారికీ, ముఖ్యంగా లక్ష్మిగారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. నేనూ రోజూ క్రమం తప్పకుండా, రెండు మూడు గంటలు వ్రాసుకోవటానికి, ఈ నాలుగేళ్ళూ, ఓపికతో సహకరించిన నా సహధర్మ చారిణి విమల నిజంగా సహన ధర్మచారిణే!

నేను వ్రాసిన 250 వ్యాసాలూ ఒక పుస్తకంలో పట్టటంలేదు కనుక, ఎన్నారై కబుర్లు - ఒకటి, ఎన్నారై కబుర్లు - మరోటి, ఎన్నారై కబుర్లు - ఇంకోటి అని మూడు పుస్తకాలుగా ప్రచురిస్తున్నాం. ముందు చాల వ్యాసాలు తీసేసి, కొన్నే ఒకే పుస్తకంగా వేద్దామనుకున్నాంకానీ ప్రజాభిప్రాయం వేరుగావుంది. అన్నీ మాకు గైడుల్లా ఉపయోగపడేవే, ఆనందింపచేసేవే, కనుక అన్నీ కావాలన్నారు. కాకపోతే, కొద్ది వ్యాసాల్ని తీసేసి మూడు పుస్తకాలుగా అందిస్తున్నాం. మీ అభిప్రాయాలు ఈమెయిల్ ద్వారా తెలియచేస్తే సంతోషిస్తాను.

సత్యం మందపాటి

# ఇందులో..

1 అశ్వద్ధామ హతః
2 రీవైండ్
3 విజయదశమి
4 ఆ రెండూ అడక్కు
5 ఉచితసలహాలు
6 షా
7 ఏ దేశమేగినా
8 ఎంత కప్పుకి అంత  కాఫీ
9 సర్వాంతర్యామి
10 విల్కొమెన్
11 ఇంగ్లిలుగు
12 పెన్నెల
13 సమ్మతం
14 సాగరకన్యలు
15 కుంభకర్ణులు
16 హోటల్ హాస్యం
17 పేరులో ఏముంది?
18 పాకులాటలు
19 చేయి తిరిగిందే చేయి
20 మరో బెంగుళూరు
21 ఘనాఘనం
22 మొదలమాటున .
23 ఆస్కారు ఆస్కారం
24 రజ్జీలు
25 చీకు – చింత
26 భలే మంచి..
27 జ్యూరీ డ్యూటీ
28 పిలుపొచ్చింది
29 తనదాకా రాదు
30 డ్రా
31 భయం
32 అమ్మమ్మ – అమెరికా
33 తాబేలు – కుందేలు
34 పుట్టినరోజు శుభాకాంక్షలు
35 ఎన్నికలలు
36 శ్యామలన్
37 దానవసేవ
38 నేషనల్ పార్కులు
39 చిరం టీవీ
40 కరి మింగిన కర్రీ
41 నడిపించు – నడు – తప్పుకో
42 ఒలెంపిక్స్
43 శాస్త్రశేషం
44 తెలుగు తిరునాళ్ళు
45 భాష – భాష్యం
46 చిత్రహింస
47 తలుపు తీయవూ
48 ఇచ్చట కానుకలు కొనబడును
49 వివా లాస్ వెగాస్
50 గంగూలీ లగాన్
51 వీసా విసవిసలు
52 నాలుగు కులాలు
53 అమ్మలక్కలు
54 దశావతారాలు

# అశ్వద్ధామ హతః

ఆఫీసులో సీరియస్‌గా పనిచేసుకుంటుంటే, అప్పుడే ఫోన్ చేశాడు కాలిఫోర్నియా సుందర్.

'ఏమిటి సార్! ఎప్పుడూ వుండే పనేగా. ఏమన్నా కబుర్లు చెప్పండి' అన్నాడు.

రెండు గంటలనించీ ఎస్పీసీ ఛార్ట్‌లతో కుస్తీ పడుతున్నానేమో, అతనితో కాసేపు కబుర్లలో పడితే నా అలసట తీరుతుందని, 'చెప్పండి. ఎలావుంది కాలిఫోర్నియా' అన్నాను.

'అంతా బాగానేవుంది. నాకో విషయం అర్థంకావటం లేదు. రచయితలు కదా, మీరు చెప్పండి' అన్నాడు.

నాకు నవ్వు వచ్చింది. నవ్వుతూనే అన్నాను. 'నేనేదో సరదాగా నాకు తోచినవి రాస్తూ వుంటానేగానీ, మీకు అర్థం కాని విషయాలు నాకు మాత్రం ఏమర్థమవుతాయి'

సుందర్ కూడా నవ్వుతూ 'నేనేమీ ఎక్స్‌బార్ ఆర్ ఛార్ట్‌ల గురించి అడగటంలేదు స్వామీ. కొన్నాళ్ళనించీ ఆలోచిస్తున్న ఒకవిషయం మీతో చెబుదామని... ' అన్నాడు.

'అయితే చెప్పండి' అన్నాను వినటానికి సిద్ధంగా కూర్చుని.

ఒక క్షణం ఆలోచించి సుందర్ అన్నాడు 'మనవాళ్ళు చిన్న చిన్న విషయాలకి కూడా అబద్ధాలు చెబుతారు. అమెరికన్లు నిష్టూరంగావున్నా నిజం చెబుతారు. ఎందుకని?' అడిగాడు.

'ఒక ఉదాహరణ చెప్పండి' అన్నాను నా ఎనలిస్ట్ బుర్ర బయటకు పెట్టి.

'ఒకటి కాదు. పది చెబుతాను. మొన్న మా ఇంటికి రాజారావ్‌గారిని భోజనానికి పిలిచామా. ఏడింటికి రమ్మంటే ఎనిమిదింటికి వచ్చారు. ఆయన నాతో, బయల్దేరే ముందు ఇండియానించి ముఖ్యమైన ఫోన్ కాల్ వచ్చిందనీ అది పూర్త యేటప్పటికీ ఆలస్యమైందనీ అన్నాడు. లోపల రాజారావ్‌గారి భార్య మా ఆవిడతో ఏం చెప్పిందో తెలుసా, టీవీ చూస్తూ ఈయన నిద్ర పోయాడుట. ఏడింటికి బలవంతాన లేచి అప్పటికప్పుడు తయారయి బయల్దేరారుట. అదే చెప్పొచ్చుకదా. దాంట్లో

తప్పేముంది. అలసిపోయి పడుకొని, లేచేటప్పటికి ఆలస్యం అవటం తప్పు కాదే. ఈమాత్రం దానికి అబద్ధం చెప్పాలా' అన్నాడు.

నేనేమీ మాట్లాడలేదు. ఆయన మాటలు నా ఆలోచనలని నిద్రలేపాయేమో, వాటిల్లో పడి మాట్లాడలేదు.

'అడిగారు కదా. మీకు ఇంకో ఉదాహరణ కూడా చెబుతాను. మా ఆఫీసులో ఆదినారాయణ అని ఒకతను కొత్తగా ఈమధ్యనే వచ్చాడు. వాళ్ళబ్బాయి హారీ పోర్టర్ సినిమాకి వెడతానంటే, టిక్కెట్లు మధ్యాన్నం ఆటకే దొరికాయిట. అతను వాళ్ళ మేనేజర్ దగ్గరికి వెళ్ళి వాళ్ళబ్బాయికి ఒంట్లో ఏం బాగాలేదూ డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్ళాలని చెప్పి, సినిమాకి వెళ్ళారు. ఈమాత్రం దానికి కుర్రవాడికి లేని రోగం అంటగట్టాలా? పైన తథాస్తు దేవతలు వుంటారు' అన్నాడు సుందర్.

'కానీ సుందర్. మా అబ్బాయిని సినిమాకి తీసుకువెళ్ళాలి అని బాస్‌తో చెబితే బాగుండదు కదా' అన్నాను.

'అవును. అమెరికన్స్ ఇలాటి సందర్భాల్లో ఏం చెబుతారో తెలుసా! నాకు బయట పర్సనల్ పని వుంది వెళ్ళాలి అని. ఇతనూ అలాగే చెప్పొచ్చు కదా!'

తర్వాత సుందర్ నేనూ ఆ విషయం మీద కాసేపు మాట్లాడుకున్నా, కారులో ఇంటికి వెడుతూ ట్రాఫిక్‌లో ఇరుక్కున్నప్పుడు, మళ్ళీ ఇవే ఆలోచనలు ముసురుకున్నాయి.

సుందర్ చెప్పింది నిజమే. అమెరికన్లు సత్య హరిశ్చంద్రులని అనను కానీ, అంత తొందరగా అబద్ధాలు చెప్పరు. నేను అమెరికన్స్ అని వ్రాస్తుంటే అందరు అమెరికన్స్ అనీ కాదు, ఇండియన్స్ అని వ్రాస్తే అందరు ఇండియన్స్ అనీ కాదు. అంతేకాదు రాజకీయ నాయకులూ, తదితర అసత్యవంతులు కూడా దీని పరిధిలోకి రారు.

అమెరికన్స్ ముఖమాటం లేకుండా మాట్లాడతారు. అందుకని కొంతవరకూ వాళ్ళేదో గర్వంతోనో అతిశయంగానో మాట్లాడుతున్నారనిపించినా అది వారి సంస్కృతిలోనే వుంది. వాళ్ళు మనల్ని ఇంటికి పార్టీకి పిలిస్తే, పిల్లల్ని తీసుకురావద్దని ముఖమాటం లేకుండా చెప్పటం, పార్టీ ఆరు గంటలనించీ తొమ్మిది గంటల దాకనే అనీ ముందే చెప్పేయటం వాళ్ళ సంస్కృతిలో భాగమే. మనం పిలిచినప్పుడు టైమ్ ప్రకారమే వస్తారు. వెడతారు. కానీ ఒకవేళ ఆలస్యంగా వస్తే అసలు కారణం చెప్పి, క్షమాపణ అడుగుతారేగానీ కుంటిసాకులు చెప్పటం అరుదు.

ఇక్కడ ఆఫీసుల్లోనూ షాపుల్లోనూ చూస్తుంటాం కదా, అబద్ధాలు చెప్పటం అనర్థాలకీ, మధ్యే మధ్యే పెద్ద పెద్ద 'లా సూట్'లకీ దారి తీస్తాయని వాళ్ళకీ తెలుసు. ఇక్కడ అప్పుడప్పుడూ సత్యాన్ని దాస్తారు కానీ, చిన్న చిన్న వాటికి అబద్ధం చెప్పరు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/NRI+Kaburlu+Inkoti**

* * *